RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా అర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి179 పేజీలు 04ఆదివారం14 డిసెంబర్ 2025

## విద్యార్థుల కోసం 830 కోట్లు విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. విద్యార్థుల కోసం ఏకంగా రూ 830 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి వరకు అమల్లో ఉన్న విద్యార్థుల కిట్స్ పేరు కు సర్వేపల్లి రాధా క ృష?న్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసేందుకు సిద్ధమైంది.కోసం నిధులు మంజూరు చేసింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ పథకం అమలు కానుంది



## నక్సలిజాన్ని అంతం చేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ నక్సలిజం ఎవరికీ ప్రయోజనం కలిగించదని, శాంతి మాత్రమే అభివ ృద్ధికి మార్గం చూపగలదని పేర్కొన్నారు. 2026 ఆగస్టు 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని మరోసారి స్పష్టం చేసారు. నక్సలిజం విషపూరిత పాము లాంటిదని, దానిని పెంచి పోషించడం అంటే మన ప్రాణాలను హాని కలిగించుకోవడమేనని అన్నారు. వచ్చే ఏడాది కల్లా నక్సలిజాన్ని అంతం చేసి, దేశంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తామని తెలియజేసారు





## కానిస్టేబుళ్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు..

మన సాక్షి గొంతుక డెస్క్ నెల 16వ తేదీన నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు..విషయాన్నిరాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు.

## నాపై కుట్రలు చేస్తున్నారు

మన సాక్షి గొంతుక డెస్క్ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానిం చారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలి పారు.వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు



## ఓటు చోరీ కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ర్యాలీ



మన సాక్షి గొంతుక డెస్క్ ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తోంది. న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో డిసెంబర్ 14న ర్యాలీకి పిలుపునిచ్చింది.ఓట్ చోరీ"కి వ్యతిరేకంగా పార్టీ దాదాపు 5.50 కోట్ల సంతకాలను సేకరించిందని కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి, ఇన్‌ఛార్జ్ కేసీ వేణుగోపాల్ తెలిపారు. "ఓటు చోరీ ఎలా జరుగుతుందో రాహుల్ ఆధారాలతో ప్రదర్శించారు. దానిపై చర్చకు సవాల్ కూడా విసిరారు. కాని హోంమంత్రి దానికి సమాధానం ఇవ్వలేదు" అని వేణుగోపాల్ చెప్పారు.

## కామ్రేడ్ల కంచుకోటలో ఎగిరిన బీజేపీ జెండా

మన సాక్షి గొంతుక డెస్క్ తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసింది. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 101 వార్డులలో భారతీయ జనతా పార్టీ నేత ృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 50 వార్డులను గెలుచుకుని సరికొత్త చరిత్రను లిఖించింది.తిరువనంతపురంలో బీజేపీ సత్తా చాటడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు.. బిజెపి కార్యకర్తలకు క ృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోదీ.. కేరళ రాజకీయాల్లో ఒక కీలక మలుపు అంటూ ట్వీట్ చేశారు.



# సిపిఐ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 13 హైదరాబాద్ గరిడేపల్లి మండలంలోని గానుబండ,రంగాపురం గ్రామ పంచాయతీలకు సిపిఐ పార్టీ తరపున పోటీ చేస్తున్న కడియాల పద్మ, కట్ట కళ్యాణి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో వ మాట్లాడుతూ, నిరంతరం కార్మిక కర్షక సమస్యలపై నిలబడి పోరాటం చేస్తున్న ఎర్రజెండా బిడ్డలు కడియాల పద్మ, కట్టా కళ్యాణి లను ఈ ఎన్నికల్లో గెలిపించి నీతికి నిజాయితీకి ప్రజలు పట్టం కట్టాలని ఆయన అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకి మారుతూ పొద్దు పొడిస్తే ఒక పార్టీ పొద్దు గుంకితే మరొక పార్టీ తరపున పోటీ చేస్తున్న వారు కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందటానికి అనేక రకాల మాయమాటలు చెప్పి మోసం చేసే ప్రమాదం ఉన్నదని వారి మాటలకి మోసపోకుండా సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించినారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐ సర్పంచ్, వార్డు నెంబర్ల అభ్యర్థులకు మద్దతునిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మరియు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య సహాయ కార్యదర్శి పోటు బుజ్జిబాబు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముళ్ళ జానయ్య ఎల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి పవన్ కుమార్ 40వ జన్మదిన వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 13** హైదరాబాద్ శ్రీ విజయ సేవ సమితి శనివారం నాడు పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అక్కడ వున్నా నిరాశ్రయులకి అందరికి కేక్ కట్ చేసి అందరికి పండ్లు పంచి పెట్టినారు శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 45సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు ఇలా ఎంతో మందికి చేసిన కార్యక్రమాలు గురించి చెప్పుకుంటున్నారు చెప్పుకోవడం కూడా చరిత్ర మిమల్ని ఎవరితో పోల్చలేం ఒక్క పోలికతో సరి పెట్టలేను చెద పురుగులతో నిండిన ఈ స్వార్ధపు సమాజం లో నిస్వార్ధంగా ఉన్నా నువ్వు నిలువెత్తు నిదర్శనం మాకు తొడబుట్టిన వాళ్లనే కనీసం పలకరించని ఈ మనుషుల మధ్యలో ఆప్యాయతతో ప్రేమగా మెదిలే మీరంటే ఇష్టం ఉండని వారు ఉంటారా అని నేననుకోవటం లేదు మీ సమాజంలో జరుగుతున్న ఎన్నో మంచి చెడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పి ఎంతో మందికి అనేక విధాలుగా సహాయ పడుతున్నారు పసుపులేటి పవన్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ని మనసూర్తిగా కోరుకుంటున్నాము మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య గారి లాగానే పవన్ కుమార్ కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పసుపులేటి శ్రీనివాసులు సంకల్ప వేదిక జిల్లా మహిళా సారాధిక విభాగం ప్రెసిడెంట్ వీరనాల గృహలక్ష్మి రాయల్ పి వి ప్రసాద్ జిటి కుమార్పసుపులేటి శ్రీనివాసులు పసుపులేటి వినోద్ ముక్కర ఓబయ్య రియాజ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచి ని సన్మానించిన... విజయ్ కుమార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 13** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం కొందుర్గు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కొందుర్గు మండల్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజాటితో గెలిసిన గ్రమ సర్పంచ్ ప్రభాకర్. డిప్యూటీ సర్పంచ్ చెంద్రశేఖర్.. వార్డ్ నంబర్స్. వసూరి. నవీన్. శ్రీకాంత్. లక్ష్మి. మంజుల. ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ని సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మా గ్రామంలో అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలకు సమస్యలని తిరుస్తూ ఎప్పటికప్పుడు అందరికి అందుబాటులో వుండాలని రాబోయే రోజుల్లో మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి లో ఉంచాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ముత్యాలు. జి జంగయ్య. జంగయ్య జీ పెంటయ్య జంగయ్య జి.పెంటయ్య సి. నరేష్.యాదయ్య. జి రాధాకృష్ణ జి ఆంజనేయులు. నర్సింలు జంగయ్య. జి.అరుజ్నుయ్య. సి.జెనార్ధన్ .నర్సింలు నాయకుకు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పిట్టలగూడెం గ్రామంలో మైనార్టీ కళాశాలల ఆకస్మిక తనిఖీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**పిట్టలగూడెం గ్రామంలో ఉన్న మైనార్టీ కళాశాలలను ఆర్ఎల్సి శ్రీకాంత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు. కళాశాలలో అమలవుతున్న విద్యా విధానం, బోధనా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, హాస్టల్ నిర్వహణ తదితర అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ ఫరూక్ అధికారులకు పూర్తి వివరాలు అందించారు. అధ్యాపకులు వేణుగోపాల్, రామకృష్ణ?, వెంకన్న, అత్తాంజు సమీనా, శ్రీలత, గోవర్ధన్లు బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతి, అకాడమిక్ కార్యక్రమాలపై వివరించారు. అలాగే కళాశాల వార్డెన్ సయ్యద్ సైదులు, శ్రీలతలు హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై నివేదిక అందించారు.ఆర్ఎల్సి శ్రీకాంత్ కళాశాల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు చేశారు. అకస్మాత్తుగా నిర్వహించిన ఈ తనిఖీతో కళాశాల యాజమాన్యం అప్రమత్తమై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై మరింత దృష్టి సారించనున్నట్లు తెలిపారు



## ఈనాడు నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో

# కందుకూరి వరుణ్ కి మొదటి స్థానం

**మన సాక్షి గొంతుక /మేడిపల్లి** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచడానికి ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు బోడుప్పల్ గ్రెస్ మిషన్ స్కూల్ నందు నిర్వహించారు. ప్రతిభ పాటవ పోటీలో 9వ తరగతి చెందిన విద్యార్థి కందుకూరి వరుణ్ తన యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్న ఈనాడు చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తమ నైపుణ్యం పెంచడానికి ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలని కరెంట్ అఫైర్స్ ఎప్పటికప్పుడు ఫాలో అవుతూ తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పన్నీరు సెల్వం తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఈనాడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి

# మంత్రులకు ఆహ్వానం పలికిన ఉత్సవ కమిటీ

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ శనివారం రోజు హైదరాబాదులో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని, బీసీ సంక్షేమ శాఖ ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మెదక్ జిల్లా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ని, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు, కండువాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి సభ్యులు చిగిరి కొమురయ్య, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, వెలుగుల మల్లేశం, గొరిగె రవి, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, మెరుగు నరేష్ గౌడ్, పల్లె మహేష్ యాదవ్, నంగునూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని లో ఘనంగా వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలు



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకగోదావరిఖని** కార్పొరేషన్ ఏరియా.అంగరంగ వైభవంగా వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలు విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిసినీ నటుడు విక్టరీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక గోదావరిఖనిలోని విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అందరు కలిసి అభిమాన సోదరుడైన సంఘం విజయ అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని అభిమాన హీరో అయిన విక్టరీ వెంకటేష్ జన్మదిన సందర్భంగా సంఘం విజయ్ వైద్య ఖర్చులకోసం అని 6000 రూపాయలు నగదు వాళ్ళ కుటుంబానికి అందజేయడం జరిగింది అలాగే అభిమానులు మాట్లాడుతూ విజయ్ ఆరోగ్యం కుదుటపడాలని ఆ దేవుని వేడుకుంటూ ఆ కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది తదనంతరం స్థానిక గోదావరిఖనిలోని శ్రీనివాస్ థియేటర్లో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో సీనియర్ అభిమాని రాసముల రామస్వామి మహమ్మద్ రఫీ ఆలకుంట రాజేందర్ చిప్పకుర్తి రాజు గరిగంట కుమార్ పారుపల్లి వెంకటేష్ ఉప్పల వెంకటేష్ మోర కిషోర్ జూపాక శ్రీకర్ జడల రవి కాంపెల్ల అనిల్ కాల్వల విశాల్ కటుకు వినయ్ సంతోష్ సంజయ్ తండి దుర్గే తాండి లకు శ్రవణ్ రెహమాన్ ముత్తూట్ కుమార్ సబ్బని రాజేష్ చిరంజీవి ఫ్యాన్స్ గట్ల రమేష్ మహేష్ బాబు ఫ్యాన్స్ మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు అభివృద్ధికి నిత్యం సేవ చేసే సేవకులుగా ఉంటాం



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కంకణాల వసంత లక్ష్మణ్ అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.

# నేడు కొమురవెల్లి మల్లన్న కళ్యాణం



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (14 డిసెంబర్ 2025):** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం తేదీ 14 డిసెంబర్ 2025 ఆదివారం రోజు ఉదయం 10:45 గంటలకు జరుగుతున్నందున స్వామి వారి కళ్యాణం ముందస్తు ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జరిగే తోటబావి ప్రాంతంలో కళ్యాణ మండపం డెకరేషన్, వీఐపి సిట్టింగ్, సామాన్య భక్తులకు కుర్చీలు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లు చుట్టూ బారి కేడ్ల ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అరేంజ్మెంట్ లు కళ్యాణం వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు శనివారం రోజు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండప ప్రాంతంలో భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్ అన్ని ఒకసారి చెక్ చేసుకోవాలి. స్వామి వారి కళ్యాణం కావున ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తోపులాటలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండపం చుట్టూ, ఆలయ పరిసర ప్రాంతాలు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటివసతి మిషన్ భగీరథ, బయట మరుగుదొడ్ల పరిశుభ్రంగా పాటించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఆలయ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అందరూ సమన్వయంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం 50 పడకల అతిథి గ ృహా సముదాయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అతిథి గ ృహ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా చేయట్లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మిషన్ భగీరథ పైప్ లైన్ తో వాటర్ సప్లై, పెయింటింగ్, డోర్స్, విండోస్ అవర్చడం వివిధ పనులు మొత్తం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అందరి అధికారుల సమన్వయంతో అతిథి గ ృహ సముదాయం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి కళ్యాణానికి


# మంత్రులకు ఆహ్వానం పలికిన ఉత్సవ కమిటీ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** నూతనంగా ఏర్పడినమల్లిఖార్జున స్వామి కళ్యాణానికి మంత్రులకుఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖని మరియు బీసీ సంక్షేమ శాఖ,ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మెదక్ జిల్లా స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను మరియు జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు మరియు కండువాలు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి,సభ్యులు చిగిరి కొమురయ్య,సార్ల లింగం బొచ్చు ఎల్లయ్య,వెలుగుల మల్లేశం,గొరిగె రవి,పయ్యావుల ప్రవీణ్ యాదవ్,మెరుగు నరేష్ గౌడ్,పల్లె మహేష్ యాదవ్,నంగునూరు సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# ఘనంగా తేజ ఒకేషనల్. పారామెడికల్ కళాశాల వార్షికోత్సవం.





**సత్తుపల్లి డిసెంబర్ 13.మన సాక్షి న్యూస్:** ముఖ్య అతిథిగా కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ కూసంపుడి మధుసూదనరావు.స్థానిక సత్తుపల్లి పట్టణం లో గల తేజ ఒకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ కూసంపుడి మధుసూదనరావు, చైర్మన్ జి వీరారెడ్డి, డైరెక్టర్స్ జి శ్రీనివాసరావు, శ్రీ వాణి కళాశాల ప్రిన్సిపాల్ పి ప్రవీణ్ రెడ్డి,గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుబ్బారావు, కాకతీయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ బి గౌతమి అలాగే తేజ ఒకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ మధుసూదన రావు మాట్లాడుతూ మీరు మీ భవిష్యత్తును ముందుగా నిర?యించుకొని ఈ వ ృత్య విద్య కోర్సులో జాయిన్ అయినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు అయితే మీరు చేసే వ ృత్తి నర్సింగ్ కాబట్టి నిబద్ధత కలిగి వర్క్ చేయాలని తెలియజేశారు. ఎందుకంటే మీరే రోగులకు ప్రత్యక్ష దైవాలు మీరు మాత్రమే సర్వీస్ చేయాలి కాబట్టి ఎక్కడ ఏ విధమైన లోపాలు లేకుండా మీ వ ృత్తిలో కొనసాగుతూ అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందజేయాలని పిలుపునిచ్చారు. మీ వ ృత్తిలో మీరు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన రోగుల ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు. మీరు ఇంకా ఎక్కువ ప్రావీణ్యత వ ృత్తిలో పొందాలని కోరారు. చైర్మన్ వీరారెడ్డి మాట్లాడుతూ సమాజానికి మీసేవ చాలా అవసరం అని అన్నారు. అలాగే డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నర్స్ వేసుకునే తెల్లకోటుకి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలియజేశారు తెలుపు శాంతి,సమాధానానికి గుర్తు అన్నారు. ప్రతి ఒక్క నర్సు%ట% చాలా ప్రశాంతంగా ఉండాలని కోరారు. అలాగే మరొక డైరెక్టర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని మంచి ఫలితాలు పొందుకోవాలని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.



### యువత మేలుకో అభివృద్ధికి ఓటు వేసి గెలిపించండి

# గోవిందుల జలపతి

**జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ స్వాతంత్ర అభ్యర్థి గోవిందుల జలపతి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అధికార పార్టీకి కట్టం కట్టండి గ్రామ అభివ ృద్ధికి నాంది పలకండి. గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ అభ్యర్థి గోవిందుల జలపతి మాట్లాడుతూ మీ ఓటుతో గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోండి. అనునిత్యం గ్రామంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని, పార్టీలకు అతీతంగా, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను ప్రార్థించారు.

# శ్రీరాములపల్లె రైతులు యువకులు ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి గొల్లపెల్లి మండలం**
శ్రీరాముల పల్లె గ్రామం మరింత అభివ ృద్ధికి ముందడుగు గా మండలం లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా 1) ఇలా గుట్ట చదును పనికి అడ్డుపడే ప్రతిపక్ష సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి అధికారమిచ్చి గ్రామాన్ని అంధకారంలోకి ముంచేస్తారా లేదా ఓడించి గ్రామాన్ని కాపాడుకుంటారా ? 2) గతంలో కూడా ఇలాంటి దుర్మార్గమైన పనులు ఎన్నో చేసి పోలీసులకు పట్టించి ఎంతో మందిని ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తికి ఓటు వేసి మీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసుకుంటారా లేదా ఓడించి కాపాడుకుంటారా 3) అడుగడుగునా అభివ ృద్ధిని అడ్డుకునే ఇలాంటి వ్యక్తులకు ఓటు వేసి శ్రీరాములపల్లి గ్రామాన్ని అంధకారంలో కి నెట్టేస్తారా లేదా ఓడించి గ్రామాన్ని కాపాడుకుంటారా ?) ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థికి ఓటు వేసి గ్రామ అభివ ృద్ధిని అడ్డుకుంటారా లేదా ఓడించి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా చేసుకుంటారు 5) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంబ లక్ష్మణ్ ను ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించి 10 కోట్ల రూపాయల పనులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత ఆదర్శవంతమైన గ్రామంగా రూపొందించుకుంటారా లేక ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థికి ఓటు వేసి గ్రామాన్ని చీకటిలోకి నెట్టివేస్తారా ?శ్రీరాములపల్లి గ్రామంలో పాలకవర్గం ఏర్పడక ముందే ఇన్ని కోట్ల పనులు జరిగాయి అంటే పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఇంకా ఎన్ని కోట్ల రూపాయల పనులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత ఆదర్శవంతమైన గ్రామంగా రూపొందించుకుంటామో మీకే తెలుస్తుంది.కేవలం గ్రామపంచాయతీ నిధులతో పైన పేర్కొన్న పనులలో ఏ ఒక్క పనిని కూడా చేయలేము కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సహకరిస్తేనే మన గ్రామం అభివ ృద్ధిలో మరింత ముందుకు వెళ్తుంది. అని సర్పంచ్ అభ్యర్థి లంబ లక్ష్మణ్ వేడుకున్నారు.

### ప్రస్తుత జాతీయ సంక్షోభాలపై పార్లమెంట్ చర్చ

# అవసరం: ఎంపీ గడ్డంవంశీ




**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకన్యూఢిల్లీ:** పెద్దపల్లి జిల్లా రామగుండం.దేశం ప్రస్తుతం తీవ్ర అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశాలు పార్లమెంట్‌లో చర్చకు రాకపోవడం విచారకరమని పేద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృష? గారు తెలిపారు.ఎంపీ మాట్లాడుతూ,"డీ జి సి ఎ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన రెండు సంవత్సరాలు అవుతున్నా, ఇండిగో మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసింది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై చర్చ తప్పనిసరి" అన్నారు.అలాగే, ఢిల్లీలో కాలుష్యం 500కి పైగా ఏ క్యూ ఐ చేరి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండగా, దీనిపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తున్నదని విమర్శించారు.దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ,"రూపాయి విలువ పడిపోవడం ఆందోళనకరం. రూపాయి ఎల్ సి యు ఉన్నట్టువుంది. నిరుద్యోగం పెరిగింది. మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఎక్కడ?" అని ప్రశ్నించారుపార్లమెంట్‌లో చర్చించాల్సిన అసలు సమస్యలను పక్కన పెట్టి, 150 సంవత్సరాల క్రితం అంశాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎంపీ అన్నారు.రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం ఇవ్వకుండా దారి మళ్లించడాన్ని కూడా ఆయన విమర్శించారు"ఎన్నికల కమిషనర్ ఎంపికలో ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారు న్యాయవ్యవస్థపై గౌరవం ఎందుకు చూపడం లేదు?" అని ప్రశ్నించారు.ఈ విషయాలను ప్రభుత్వం వ్యక్తిగతంగా కాకుండా దేశ ప్రయోజనంగా తీసుకొని చర్చకు రావాలి" అని ఎంపీ వంశీక ృష? చివరగా అన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

# అందరికి అందుబాటులో ఉంటా



జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధిజగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లి గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని రాపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గడుగు సుస్మిత,విజయ్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గడప గడప తిరిగి ఓటు వెయ్యాలి అని కోరడం జరిగింది.వారితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందరరేగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి రాపల్లి పంచాయతీ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చనని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఫెర్టిలైజర్ సిటీ అయ్యప్ప స్వామి దేవాలయం శనివారం

# ఘనంగా పడిపూజ

ఫెర్టిలైజర్ సిటీ. మన సాక్షి గొంతుక(ఆర్ ఎఫ్ సి ఎల్).అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఉదయం బస్మా అభిషేకం అమృతాలు.అభిషేకాలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రము పడిపూజ వేద పండితులు కర్నే అశోక్ శర్మ జ్యోతి కిరణ్ దంపతుల పెళ్లిరోజు సందరరేగా పూజారికి ఘనంగా ఆలయ కమిటీ సన్మానించి ఆలయ కమిటీ సభ్యులు రాజేశం స్వామి రాజన్న గౌడ్ స్వామి రమణ స్వామి ప్రణీత్ స్వామి అమ్మ రాజ్ గురు స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి అభినందించారు భక్తులు మరి వివిధ కాలనీకి సంబంధించిన ఆత్మీయంగా అశోక్ శర్మకు పెళ్లిరోజు ఘనంగా సన్మానించిన మహిళ భక్తులు పారిశ్రామిక ప్రాంత అయ్యప్ప స్వాములు ఈరోజు మధ్యాహ్నం అన్నదానంలో పాల్గొని సాయంత్రం పడిపూజ అయ్యప్ప స్వామి భక్తులు భజన బృందం అందే.సదానందం గురుస్వామి.అమ్మరాజు గురుస్వామి పారిశ్రామిక ప్రాంత భజన బృందం.ఆధ్వర్యంలో ఘనంగా జరిపించినారు



ఈనాడు నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో

# కందుకూరి వరుణ్ కి మొదటి స్థానం

మన సాక్షి గొంతుక /మేడిపల్లి ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచడానికి ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు బోడుప్పల్ గ్రెస్ మిషన్ స్కూల్ నందు నిర్వహించారు. ప్రతిభ పాటవ పోటీలో 9వ తరగతి చెందిన విద్యార్థి కందుకూరి వరుణ్ తన యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానాన్ని గెలుపొందారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్న ఈనాడు చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తమ నైపుణ్యం పెంచడానికి ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలని కరెంట్ అఫైర్స్ ఎప్పటికప్పుడు ఫాలో అవుతూ తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పన్నీరు సెల్వం, రీఛార్డ్ టీమ్మి, తోటి ఉపాధ్యాయులు, పరశురాం, మహేష్ గౌడ్, భాగ్యరేఖ విద్యార్థులు, ఈనాడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మీ వాడిగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.

## గౌను గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి.




జగిత్యాల జిల్లా డిసెంబర్ 13మన సాక్షి న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)మీ వాడిని.మీలో ఒక్కడిని.మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే మన వాడను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి 10వ వార్డ్ మెంబర్ సభ్యుడుగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి ఎరవేన రాహుల్ అన్నారు. వాడలో ఇంటింటికి తిరుగుతూ గౌను గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, వాడభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే ఆదర్శ వాడగా తీర్చిదిద్దుతామన్నారు. డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య వార్డు గా తీర్చిదిద్దుతాన ని తెలిపారు. కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. మన వాడలో అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో,మీ అందరి సహాకారంతో ఆదర్శ వాడగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. వాడలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో 10వ వాడఅభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులదే కీలక పాత్ర

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ పేద ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా జాప్యం జరగడానికి సంబంధిత అధికారులనే బాధ్యులుగా చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలా చోట్ల ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, అపరిష్కృతంగా ఉండడానికి సంబంధిత అధికారులే బాధ్యులని ఆయన అన్నారు. న్యాయమైన, ధర్మమైన సమస్యలను పరిష్కారం చేయకుండా అధికారులు, ఉద్యోగులు కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు న్యాయపరమైన పరిష్కారం చేస్తే బాధితులు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏసీబీ అధికారులు బాగా పనిచేస్తున్నారని ఆయన కితాబునిచ్చారు. అవినీతి లంచగొండులను ఎప్పటికప్పుడు పట్టుకున్నప్పటికీ ఇంకా పెరుగుతూనే ఉన్నారని, అవినీతి అక్రమాలను నిరోధించడానికి కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి లక్ష్మీనారాయణ,అధికార ప్రతినిధి రాజేశం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

